# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 15 సెప్టెంబర్ 2023


## చిరుత పులి సంచారం?

### ఆందోళనలో ప్రయాణికులు, ప్రజలు

**రామాపురం సెప్టెంబర్ 14, ప్రభాత వార్త:**

మండలంలోని గువ్వల చెరువు తూర్పు భాగంలోని పాల కొండల నుంచి జాతీయ రహదారి పైకి చెరుత పులి రెండు రోజులుగా తిరుతుందని ప్రయాణికులు ప్రజలు ఆందోళనలు చెందు తున్నారు. గత రాత్రి కడప నుండి టూవీలర్ లో వెళుతున్న ప్రయాణికులు చిరుత పులి రోడ్డుపైకి రావడంతో భయంతో వాహనదారులు స్పీడ్ పెంచుకొని గువ్వల చెరువలోనికి చేరుకొని అక ్కడ ఉన్న స్థానికులతో విషయన్ని చెప్పారని ప్రజలు తెలిపారు. నెల రోజుల నుండి చిరుత పులి గువ్వల చెరువు మొదటి, రెండవ మలుపు వద్ద సంచారి చేస్తున్నట్లు ప్రయాణికులు .ప్రజలు తెలియజేస్తున్నా సంబంధిత అటవీ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోకుండా పోయారని ప్రజలు ఆరోపిస్తున్నారు. చిరుత పులి అదుపు చేయాలని ప్రజలు కోరుతున్నారు.ఈ విషయమై ఫారెస్టు అధికారి రెడ్డెప్పను వివరణ కోరగా ఈ విషసయం ఈ రోజు తమ దృష్టికి వచ్చిందని ఈ రోజు నుండి గువ్వల చెరువు పరిసర ప్రాంతాలలో పర్యటించి చిరుతపులి కదలికలను కనుగొంటా మన్నారు. ఈ విషయమై ప్రజలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు.

## వేతనాలు రాక ఇబ్బందుల్లో 104, 108 ఉద్యోగులు

### – పండగపూటా పస్తులేనా?

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:**




వేతనాలు అందక పండగలో కూడా పస్తులే అని పరిస్థితి ఇలాగే కొనసాగితే ఇబ్బందే అని 104, 108 సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 104 వాహనాలు 54 ఉండగా 110 మంది సిబ్బంది పని చేస్తున్నారు. అలాగే 108 వాహనాలు 52 ఉండగా 140 మంది సిబ్బంది పని చేస్తు న్నారు. పని చేస్తున్న సిబ్బందికి 3 నెలలుగా వేతనాలు రాక ఆకలితో అలమటిస్తున్నారు. చేతిలో చిల్లి గవ్వ లేక పిల్లలకు ఫీజులు కట్టలేని పరిస్థితి అని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. పై అధికారులను అడిగినా సమాధానం చెప్పే నాథుడు లేరని పస్తులు తప్పవని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా అధికారులు వేతనాలు వచ్చేటట్లు చేయాలని వారు అధికారులను విన్నవిం చుకుంటున్నారు.

## జగనన్న ప్రభుత్వంలోనే మహిళలకు పెద్దపీట

### గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాష





**కడప సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

కుల, మత, రాజకీయ, ప్రాంత, పార్టీలకు అతీతంగా జగనన్న ప్రభుత్వం లోనే మహిళలకు పెద్ద పీట వేసి సంక్షేమ పథకాల పండుగలను జరుపుకోవడం జరుగుతున్నదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ అన్నారు. 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా.. 25/1 వ డివిజన్ రాధాకృష్ణ నగర్ సచివాలయం-1 లోని శంకరాపురం నమస్తే బోర్డు వీధి వద్ద పలు వీధులు, ప్రాంతాలలో పర్యటన. స్థానిక 25/1వ డివిజన్ రాధాకృష్ణ నగర్, సచివాలయం-1 లోని శంకరాపురం నమస్తే బోర్డు వీధి వద్ద పలు వీధులు ప్రాంతాలను సందర్శించారు. గురువారం స్థానిక 25/1 డివిజన్ కార్పొరేటర్ కె.సూర్య నారాయణ రావు ఆధ్వర్యంలో సచివాలయం-1 పరిధిలోని రాధాకృష్ణ నగర్, సచివాలయం-1 లోని శంకరాపురం నమస్తే బోర్డు వీధి వద్ద పలు వీధులు, ప్రాంతాలలో లిగడప గడపకూ మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తొలుత నమస్తే బోర్డు వీధి వద్ద నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా ప్రారంభించారు. 25/1 డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ కె.సూర్య నారాయణ రావు, కాలనీవాసులు లిగడప గడపకూ మన ప్రభుత్వం" కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషాకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి... రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్య మంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో పాటు కార్పొరేటర్ కె. సూర్య నారాయణ రావు, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, కార్పొరేటర్లు బండి బాబు, త్యాగరాజు, బాల కృష్ణ రెడ్డి, గంగ రాజు, వైకాపా నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఐ తోట కృష్ణ, పెద్దిరెడ్డి రామ్ మోహన్ రెడ్డి, పవర్ అల్తాఫ్, ఇలియాస్, బి.హెచ్. రహీం, శివ కేశవ, నాయకురాళ్లు టి.వి. సుబ్బమ్మ, పత్తి రాజేశ్వరి, మరియలు, శంకరాపురం సింధు, నగర కార్పొరేటర్లు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రూ.787 కోట్లతో చేపట్టిన...

## అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణ పనులు ఆగినట్లేనా?

- ప్రాధాన్యత ప్రాజెక్టులో లేనప్పుడే అనుమానం!
- ఇన్విస్టిగేషన్ పనులూ నత్తనడకే!!

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త**



అనమయ్య జిల్లా రాజంపేట మండలంలో 2021 వరదల్లో కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణ పనులు ఆగిపోయినట్లేనా? ప్రాజెక్టు పనులు చేజిక్కించుకొన్న గుత్తేదారు ఇక్కడనుంచి యంత్రాలను తరలించింది అందుకేనా? రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి గతనెల 11న ప్రకటించిన ప్రాధా న్యత సాగునీటి ప్రాజెక్టుల పరిశీలనలో అన్నమయ్య ప్రాజెక్టు లేకపోవడానికి కారణం అదేనా? ఇన్విస్టిగేషన్ పనులు 'నత్తే' నయమన్నట్లు జరుగుతుండడానికి కారణమేమిటి? రాజంపేట నియోజకవర్గం రైతాంగానికి వరప్రసాదిని అయిన అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణ పనులు నిలిచిపోవడంపై సర్వత్రా చర్చనీయాం శమైంది. ఎన్నికల తర్వాతే ప్రాజెక్టు పనులు జరుగుతాయని అంతవరకు జరగడం అనుమానమేనని విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. వివరాల్లోకి వెళితే అన్న మయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యామ్ 2021 నవంబరు 19న వరదల్లో కొట్టుకుపో యింది. ప్రాజెక్టు నిర్మాణంపై ప్రభుత్వం ఆచి తూచి అడుగేసింది. 3 సార్లు కొట్టుకుపోయిన నేపథ్యంలో ప్రాజెక్టు పరిస్థితిని సమగ్రంగా అధ్యయనం చేసి పునర్నిర్మించాలని నిర్ణయించింది. నిపుణుల కమిటీని నియమించింది. నిపుణుల సిఫార్సు మేరకు కొట్టుకుపోయిన ఎర్త్‌డ్యామ్ స్థానంలో కాంక్రీట్ డయాఫ్రంవాల్ నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రాజెక్టు ప్రాథమిక అంచనా వ్యయం 469 కోట్లు అని భావించారు. అయితే కాంక్రీట్‌డ్యామ్ నిర్మించే నదీగర్భంలో చాలా లోతువరకు ఇసుక ఉండడంతో ప్రాజెక్టు నిర్మాణ వ యయం భారీగా పెరిగిందని అధికారవర్గాలు నాడు పేర్కొన్నాయి. ఆ తర్వాత సమగ్ర అంచనాలు రూపొందిచేసరికి 787.77 కోట్ల వ్యయమవుతుందని తేల్చారు. ఈ మేరకు 787 కోట్ల వ్యయంతో ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి పరిపాలనపరమైన అనుమతులు మంజూరు చేసింది. అంతేగాకుండా సాంకేతికంగా ప్రాజెక్టు డిజైన్‌ను కూడా మార్పు చేసింది. ప్రస్తుతం 5 గేట్లు ఉన ్న ప్రాజెక్టుకు అదనంగా 11 గేట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా ప్రాజెక్టు నీటివిడుదల సామర్థ్యం 2.85 లక్షల నుంచి 8.22 లక్షల క్యూసెక్కులకు పెరిగింది. గత యేడాది డిసెంబరు 24న ప్రాజెక్టు పునర్నిర్మాణ పనులకు 635 కోట్ల వ్యయంతో టెండరు నోటిఫికేషన్ వెలువడింది. డిసెంబరు 26 టెండర్ల ప్రక్రియ ప్రారంభమైంది. జనవరి 10న టెండర్ల ప్రక్రియ ముగిసింది. హైదరాబాదుకు చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ రివర్స్ టెండర్ల తర్వాత 3.94 శాతం ఎక్సెసెతో 660.23 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు పనులను కైవసం చేసుకుంది. ఈ యేడాది మార్చి 9న అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణ పనులకు రాష్ట్రస్థాయి స్టాండింగ్ కమిటి ఆమోదించి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అనంతరం మార్చి 27న గుత్తేదారు పనులు చేపట్టేందుకు అగ్రిమెంట్ కుదుర్చుకున్నారు. తర్వాత డ్యామ్ సైట్‌లో గుత్తేదారు క్యాంపు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. నదీగర్భంలో బోర్‌డ్రిల్లింగ్ ద్వారా సాయిల్ టెస్ట్ చేశారు. అనంతరం ప్రాజెక్టు చడీచప్పుడు లేదు. 2023-24 రాష్ట్ర బడ్జెట్‌లో ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కూడా కేటాయించలేదు. గతనెల 11న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ఉన్నతస్థాయి సమావేశం తర్వాత రాష్ట్రంలో 5 ప్రాజెక్టులను ప్రాధాన్యతగా నిర్ణయించి త్వరితగతిన పనులు చేపడతామని విధాన ప్రకటన చేశారు. అయితే ఈ జాబితాలో అన్నమయ్య ప్రాజెక్టు కనిపించలేదు. గతనెలలో రాఘవ కన్‌స్ట్రక్షన్ అధినేత, ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, విజయవాడకు వచ్చి ప్రాజెక్టు పనులపై చర్చించినట్లు తెలిసింది. ఆ తర్వాత కూడా ప్రాజెక్టు పనుల్లో పురోగతి లేదు. ఇన్విస్టిగేషన్ పనులు 'నత్తే' నయమనిపించేలా చేస్తున్నారు. గతనెలలో సిఎం వైఎస్ జగన్ ప్రాజెక్టు పనులు శంకుస్థాపన చేసేందుకు వచ్చే అవకాశాలున్నాయని వైకాపా వర్గాల్లో ప్రచారం జరిగింది. వరదల్లో కొట్టుకుపోయిన పులపత్తూరు గ్రామంలో జరుగుతున్న పునరావాస పనులను పరిశీలించేందుకు వచ్చిన అన్న మయ్య జిల్లా కలెక్టర్ గిరీషా కూడా సిఎం వచ్చే అవకాశం ఉందని, త్వరగా పనులు చేయాలని అధికారులకు సూచనప్రాయంగా సంకేతాలు ఇచ్చారు. అయితే పునరావాస ప్రాంతాల్లో పనులు ఆశించినస్థాయిలో జరగకపోవడంతో కలెక్టర్ కూడా పలుమార్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే నిధుల కొరత సమస్యతో అన్నమయ్య ప్రాజెక్టు పనులు ప్రారంభమయ్యేంతవరకు ఏమి చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. జలవనరులశాఖ ఉన్నతాధికారులు కూడా అధికారికంగా ప్రాజెక్టు పనులపై స్పష్టంగా చెప్పలేని పరిస్థితి ఏర్పడిందంటే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

## ప్రభుత్వ భవనాలను త్వరితగతిన పూర్తి చేయండి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డార్టర్ జవహార్ రెడ్డి కలెక్టర్లకు ఆదేశం

**రాయచోటి సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్‌లను ఆదేశించారు. గురువారం విజయవాడలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాలు నుండి ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, రీసర్వే, ఎంపీయస్ సి గోడౌన్ హౌసింగ్ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలపై అధిక ప్రాధాన్యత ఇస్తున్నా రన్నారు. అధికారులు అందరూ ఈ విషయాన్ని గమనించి భవన నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు.అన్ని భవన నిర్మాణాలకు సంబంధించి ప్రతిరోజు పురోగతి కనిపించేలా ఇంజనీరింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్మాణ పనులను పరిశీలించాలన్నారు. జరిగిన పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు బిల్లులు పెండింగ్ లేకుండా ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమమంలో



కలెక్టక్ గిరీష పియ్, జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు

### చంద్రబాబునాయుడు బెయిల్ కోసం

## ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి దర్గాలో ప్రత్యేక పూజలు



**రాయచోటి, సెప్టెంబర్14,ప్రభాత వార్త:**

రాష్ట్ర మాజీ ముఖ్యమంద్రి నారా చంద్రబాబు నాయుడుకు వెంటనే బెయిల్ మంజూరు చేయాలని రాయచోటి పట్టణం దివానే సాహెబ్ దర్గాలో రాయచోటి నియోజక వర్గ తెలుగుదేశం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే రవేష్ కుమార్ రెడ్డి, మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. యన్జీఓ కాలనీలో భవిష్యత్ కు గ్యారంటీ ఎన్జీఓ కాలనీలో రవేష్ కుమార్ రెడ్డి గురువారం తెలుగు దేశం పార్టీ శ్రేణులతో కలసి భవిష్యత్తుకు భరోసా చంద్రబాబు గ్యారంటీ అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ఎన్నికల మ్యానిఫెస్టును వివరిస్తూ అందరికీ అభివాదం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ చేస్తున్న అరాచకాలు, అక్రమాలను, అవినీతిని ఎండగట్టారు.

**రెండోరోజు సాగిన నిరాహార దీక్షలు**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబ ఆబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి నాయకుడు రమేష్ రుమార్ రెడ్డి ఆద్వర్యంలో రిలే నిరాహార దీక్షలలో రెండవ రోజు కొనసాగాయి. ఈ దీక్షలో తెలుగు తమ్ముళ్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలపై ద్వజమెత్తారు. ప్రజల అన్నీ గమనిస్తున్నారని, అక్రమ కేసులకు భయపడే వారు టిడిపిలో లేరన్నారు.

**ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం**

రాయచోటి పట్టణం దిగువ అబ్బవరం వద్దగల ఎన్టీఆర్ విగ్రహానకి గురువారం తెలెగు దేశం నాయకులు మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి అనుచరులు పాలాభిషైకం చేశారు అనంతరం అక్కడే ఉన్న ఆంజనేయ స్వామికి 101 టెంకాయలు కొట్టి మొక్కు తీర్చేకున్నారు.. ఈ సందర్భంగా వారు మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి కి తొందరగా బెయిల్ రావాలని కోరుకున్నారు.

## మచ్చలేని చంద్రుడిగా చంద్రబాబు బయటకు వస్తారు

### రెండో రోజు దీక్షలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ




**బద్వేల్ సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించిన మాత్రం మా నాయ కుడు దోషి కాదని మచ్చలేని చంద్రుడిగా బయటికి వస్తారని మాజీ ఎమ్మెల్యే విజయమ్మన్నారు. రెండో రోజు వినూత రీతిలో కళ్ళ గంతలు కట్టుకొని దీక్షలు చేపట్టారు. దీక్షలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ నిరసన తెలిపారు. ఈ సంద ర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయం మాట్లాడుతూ చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి వైసిపి నాయకులు సంబరాలు జరుపుకుంటున్నారని ప్రజలు సరైన సమయంలో గుణపాఠం చెప్తారన్నారు. ఇప్పటికే ఇతర రాష్ట్రంలోని నాయ కులు కూడా చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టాలని అంటున్నారు. దీక్షలకు ప్రజలు సంఘీభావం తెలుపుతున్నారని ఆమె అన్నారు. చంద్రబాబు బయ టకు వచ్చేంతవరకు దీక్ష కొనసాగిస్తామన్నారు. అన్ని మండలాల నుంచి నాయ కులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలుపుతున్నారు. అనంతరం రామాలయం గుడిలో చంద్రబాబు త్వరగా బయటికి రావాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేపట్టారు.

### ఏపీఎన్ఆర్టీఎస్ సహకారంతో

## స్వగ్రామం చేరిన గరికపాటి లక్ష్మీ

**కడప కార్పొరేషన్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:**

జీవనోపాధి కోసం కువైట్‌కు గరికపాటి లక్ష్మి గత 8 నెలల క్రితం వెళ్లడం జరిగిందని ఏపీఎన్ఆర్టీఎస్ డైరెక్టర్ ఇలియాస్ బీహెచ్ పేర్కొన్నారు. కువైట్‌లో ఆమె పని చేస్తున్న ఇంటి యజమానులు ఇబ్బందులకు గురి చేసే వారని తెలి పారు. దీంతో భరించలేక ఇండియన్ ఎంబసీకి వెళ్లారు. అక్కడ ఉన్న సామాజిక కార్యకర్త సి.రెడ్డయ్యరెడ్డి సహకారంతో గరికపాటి లక్ష్మి, ఏపీఎన్ఆర్టీఎస్ డైరెక్టర్ ఇలియాస్, కువైట్ రీజనల్ కోఆర్డినేటర్ నాయని మహేష్‌రెడ్డి, వైకాపా కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డిల సహకారం కోరారు. ఎంబసీ అధికారులతో మాట్లాడి గరికపాటి లక్ష్మిని ఇండియా పంపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కువైట్ ఇమిగ్రేషన్, ఎంబసీ పనులు పూర్తి చేశారు. ఏపీఎన్ఆర్టీఎస్ రీజనల్ కోఆర్డినేటర్ ఎంవీ నరసారెడ్డి గరికపాటి లక్ష్మి ఉండేందుకు వసతి, భోజన సదుపాయం, ఒక నెల పాటు కల్పించడమే కాకుండా టికెట్ ధర రూ.9500, దారి ఖర్చులకు రూ.3500 మొత్తం రూ.13వేలు లక్ష్మికి వితరణ చేశారు. దీంతో సురక్షితంగా ఆమె ఇండియాకు చేరుకున్నారు. ఈ సందర్భంఆ లక్ష్మి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మార్గదర్శకత్వంలో గల్ఫ్ ప్రసావాంధ్రుల సమస్యల పరిష్కారం కోసం ఏపీ ఎన్ఆర్టీఎస్ పాటుపడుతుందన్నారు. ఇండియన్ ఎంబసీ అధికారులకు ఏపీఎన్ఆర్టీఎస్ చైర్మన్ మేడపాటి వెంకట్, సీఈవో హేమలత, డైరెక్టర్ ఇలియాస్ రీజనల్ కోఆర్డినేటర్ మహేష్‌రెడ్డి, కువైట్ కన్వీనర్ బాలిరెడ్డి, రెడ్డయ్యరెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.



## కలసికట్టుగా అరాచకపాలన అంతమొందించాలి

### – బీజేపీ నాయకుడు ఆదినారాయణరెడ్డి

**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:**

అందరం ఒక్కటై ఈ అరాచకపాలన అంతమొందించాలని బీజేపీ సీనియర్ నాయకుడు ఆదినారాయణరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మా ఎన్‌డీఏ వాళ్లు కూడా చెబుతున్నారని అందరూ కలిసికట్టుగా పోరాడాలని సూచించారు. ఈ రాష్ట్రం గురించి స్థితిగతుల గురించి మా అధిష్టానానికి నివేదిక ఇస్తున్నామని తెలిపారు. ఏదో ఒకటి జరిగి పరిష్కారం జరగాలని ఈ సీఎంకు చెక్ పెట్టాలని నివేదిక మొత్తం ఇచ్చామన్నారు. నేనే రాజు, నేను చెప్పింది జరగాలనే భావనలో జగన్ ఉన్నారని ఇది భారత రాజ్యాంగమా, జగన్ రాజ్యాంగమా అర్థం కావడం లేదని అక్రమ అరెస్టులు అక్రమ దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్‌రెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




**నూతన ఎస్పీని కలిసిన కాంగ్రెస్ నాయకులు** 2లో

**ఎస్సీ వర్గీకరణకై ఎమ్మార్పీఎస్ రిలే నిరాహారదీక్షలు** 3లో

## నూతన ఎస్పీని కలిసిన కాంగ్రెస్ నాయకులు



కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎ.సత్తార్, ఏఐసీసీ మెంబర్ బండి జకరయ్య, మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు ఆసిఫ్ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరి ప్రసాద్, నూతన ఎస్పీ సిద్ధార్థ కౌశల్ను కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలపై మరియు శాంతిభద్రతలపై పని చేయాలని కోరారు.

## చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించడం తగదు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:

తమ తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించడం తగదని ఆపార్టీ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి సానపురెడ్డి రవిశంకర్రెడ్డి అన్నారు. గురువారం నస్థానిక శంకరాపురం, చిన్నచౌకు వద్ద నగర అధ్యక్షుడు సానపురెడ్డి శివ, కొండారెడ్డి, సానపురెడ్డి రవిశంకర్రెడ్డిల ఆధ్వర్యంలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అక్రమంగా కేసులు బనాయించడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని మా నాయకుడు ఆణిముత్యంలా తిరిగి వస్తాడన్నారు. దీక్షలో టీడీపీ మహిళా నాయకురాలు మురికినాటి సునీత, కొమ్మలపాటి సుబ్బరాయుడు, స్వర్ణలత, వరద కళావతి, రామలక్ష్మమ్మ, టీడీపీ సీనియర్ నాయకులు, ద్వారకనాథ్రెడ్డి, పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతోనే కేసులు



మైదుకూరు సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

రాజకీయ కక్షతోనే టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడుపై అక్రమ కేసులు పెడుతున్నారని చాపాడు మండల టీడీపీ ఇన్చార్జి అన్న వరం సుధాకర్ రెడ్డి అన్నారు. చంద్ర బాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ రెండవ రోజు మైదుకూరులో చాపాడు మండల నాయకులు కార్యకర్తలతో నిరాహార దీక్ష చేశారు. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ని అక్రమ కేసులు పెట్టినా బెదిరేది లేదని ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుం టారని అన్నారు. ప్రజా హక్కుల కోసం చంద్రబాబు నాయుడు చేస్తున్న పోరా టాలకు ప్రతి ఒక్కరూ చేయి చేయి పట్టుకుని ముందుకు నడుస్తున్నారని చంద్రబాబును విడుదల చేయకపోతే నిరాహార దీక్షలు ఇలాగే కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో చాపాడు మండల మాజీ అధ్యక్షుడు వై. వెంకట సుబ్బారెడ్డి, పుట్టా ప్రభాకర్ యాదవ్, శివశంకర్ రెడ్డి, నారపురెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వీరశేఖర్ రెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, వెంకట రమణారెడ్డి, పల్లెం శ్రీను, సుధాకర్, పల్లె రామకృష్ణ, సురేష్, టిడిపి ఎస్టీ సెల్ స్టేట్ సెక్రటరీ మూడే లాలే నాయక్, చాగం రెడ్డి సుబ్బారెడ్డి, నరసింహులు, బూత్ కమిటీ మెంబర్ రాము, మధు, కిరణ్, బయపురెడ్డి, పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి, హరి, రాఘవరెడ్డి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మను పాలిటెక్నిక్ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం



కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:

కడపలో ఉన్న మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాంలో భాగంగా కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో అతిథిగా సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, కళాశాలలో హరిత హారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కళాశాల విశిష్టత గురించి అడిగి తెలుసు కున్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని మానవాళిని కాపాడాలయని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ మీర్జా విలయత్ అలీ బేగ్, కన్వీనర్ మొహమ్మద్ సికందర్ హుసేని, ఉమర్ ఫారూఖ్, అబ్దుల ఖవ్వి, అయాజుద్దీన్, షాహీం, కిరణ్, యూనిస్ పాల్గొన్నారు.

## తిరుమల పాదయాత్రకు 2వ రోజు..

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:

మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు జైలు నుంచి త్వరలో విడుదల కావాలని తిరుమలకు పాదయాత్ర చేపట్టిన ప్రొద్దుటూరు టీడీపీ ఇన్ఛార్జి డా.జీవీ ప్రవీణ్కుమార్రెడ్డి గురువారానికి 2వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కడపలో ఆయన పాదయాత్రకు సంఘీభావం టీడీపీ పద్మశాలీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మాసా కోదండరామ్ తదితరులు తెలిపారు.

## ప్రత్యామ్నాయ పంటలపై రైతులు మొగ్గు చూపాలి

### - వైస్ ఎంపీపీ మిట్టిపల్లి యదుభూషణ్రెడ్డి



గాలివీడు, సెప్టెంబర్ 14(ప్రభాతవార్త):

ప్రత్యామ్నాయ పంటలపై రైతులు మొగ్గు చూపాలని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషణ్రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక గాలివీడు-3 రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయాధికారి మురళీధర్తో కలిసి రైతులకు ఉలవలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2023 సంవత్సరానికి గాను ప్రత్యామ్నాయ పంట కింద 80 శాతం సబ్సిడీతో ప్రభుత్వం ఉలవలను అందజేస్తోందన్నారు. వర్షాభావ, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవడం శ్రేయస్కరం అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ రమణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్ల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు మౌళిక సదు పాయాల సమస్యలను పరిష్కరించాలని బీసీ, ఎస్టీ, మైనార్టీ ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థినీ విద్యార్థులకు వవెంటనే దుప్పట్లను పంపిణీ చేయాలని కోరుతూ రాయలసీమ విద్యార్థి యువజన సంఘం (ఆర్ఎస్వైఎఫ్) ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్లోని డీఆర్ఓ గంగాధర్గౌడ్కు వినతిపత్రం సమర్పించారు. స్పందించిన ఆయన సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఒరుగంటి నాగేంనరదబాబు, జిల్లా నాయకులు మస్తాన్, హుసేన్ పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలోనే పండుగ జరుపుకోండి : ఎస్ఐ

లక్కిరెడ్డి పల్లె,సప్టంబర్14,ప్రభాత వార్త:



మండలంలో వినాయక చవితి సంబరాలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, యస్ఐ మల్లికార్జున రెడ్డి అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్లో అన్ని గ్రామాల వినాయక కమిటీ సభ్యులను పిలిపించి వినాయక చవితి యొక్క నిబందనలను తెలియజేశారు.మరియు పాటించవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేవారు. ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించేవారు తప్పని సరిగా విద్యుత్, పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. అలాగే విగ్రహ నిమజ్జనం తేదీని కూడా ముందుగానే తెలపాలన్నారు. విగ్రహాల దగ్గర మరియు నిమజ్జనం ఊరేగింపులో ఎలాంటి అస్లీల నృత్యాలు నిర్వహించ కూడదన్నారు. మసీదు దగ్గర నమాజ్ సమయంలో సౌండ్ బాక్సులను ఆపాలన్నారు. ఊరేగింపునకు ఉపయోగించే వాహనాలకు తప్పని సరిగా అన్ని రికార్డులు కలిగి ఉండాలన్నారు. విగ్రహాల దగ్గర మరియు నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు సూచుకోవాలన్నారు. ఈమైనా అవాంచనీయ సంఘటనలు జరిగినా పూర్తి బాధ్యత కమిటీ సభ్యులదే అన్నారు. కార్యక్రమమంలో కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీలో రూ.68 వేలు రీకవరీ



రామాపురం సెప్టెంబర్14, ప్రభాత వార్త:

2022, ఎప్రిల్ ఒకటి నుండి 2023 మార్చి 31 వరకు మడలం లోని 13 గ్రామ పంచాయితీలలో జరిగిన ఉపాధి హామీ పనులు మొత్తం 1948 పనులకు గాను రూ.13,28,00,000లకు గాను రూ.68,591 లు రీకవరీ అయినట్లు జిల్లా ఉపాధి ప్రాజక్టు డైరెక్టర్ మద్దిలేటి అన్నారు. 17వ సామాజిక తనిఖీలో బాగంగా స్థానిక ఉపాధి కార్యాలయంలో గురువారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ ఓపెన్ ఫారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా డిఆర్పిలు యస్ఆర్పీలు గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనుల పై సామాజిక తనిఖీ చేసి ఆయా గ్రామాల్లో గ్రామ ప్రజల ఎదుట ఉపాధి ఓపన్ ఫారంలో జరిగిన పనుల అక్కడే రీకవరీఅయిన విషయాలను తెలియజేశామన్నారు. రీకవరీ కింద గువ్వల చెరువులో రూ.4204లు, కుమ్మరపల్లెలో రూ. 12165లు, నల్లగుట్టపల్లెలో రూ.15,585 లు సుద్దమల్ల రూ.7,945లు, చిట్లూరు రూ.3,858లు,హసనాపురంలో రూ.8,402 లు రాచపల్లెలో రూ.8,289లు, నీలకంఠావు పేటలో రూ.1,158 లు, కసిరెడ్డిగారిపల్లెలో రూ.4373 లు రీక వరీ అయినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమములో మాజీ ఎంపీపీ జనార్ధన్రెడ్డి, మార్కెట్కమిటీ ఛైర్మెన్ విశ్వనాధ రెడ్డి,ఎపిడిలు రెడ్డెయ్య నాయుడు, రవి కుమార్, విజిలెన్సు అధికారి ప్రకాశ్, ఎపీఓ సురేంద్రా నాధరెడ్డి పీఆర్ జెఈ చంద్ర ఓబుల్ రెడ్డి , హౌసింగ్ ఏఈ ప్రసాద్, అమూర్స్ మాన్ శివ, ఎస్ఆర్పీలు భాస్కర్, సర్పంచులు, ఎంపీటీసీలు డీఆర్పీలు ఉపాదిసిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పోషకాహారోత్సవాలు



గోపవరం,సెప్టంబర్ 14 ప్రభాతవార్త;

మండలంలోని రచాయిపేట గ్రామ అంగన్వాడీ ప్రధాన కేంద్రంలో ఘనంగా జాతియ్య పోషకాహర మాసోత్సవాలను నిర్వహించారు.కార్యక్రమం ఆ గ్రామ పంచాయితీ లోని అంగన్ వాడీ టీచర్ల ఆధ్వర్యంలో జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి ఆదేశాల మేరకూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.చిన్నారులకు అవసరమైన పోషకాహారాలను ఏర్పాటు చేస్తూన్నామన్నారు. సచివాలయ సిబ్బంది బాలింతలు గర్భవతులు పలు అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమం పట్లా గ్రామీణులు ఆనందోత్సాహాలను వ్యక్తం చేసారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

వైవీయూ సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



18వ వ తేదీన జరగబోవు వినాయక చవితి పండుగ సందర్భంగా, వినా యకునికి విగ్రహాలు నిలువుదల చేయదలచుకున్న వారు ఖాజీపేట పోలీస్ స్టేషన్ నందు తప్పకుండా పర్మిషన్ తీసుకొనవలెనని, పర్మిషన్ కొరకు వచ్చే వారు మైక్ పర్మిషన్ కొరకు డబ్బు కట్టినట్టి రశీదు, విగ్రహం పూర్తి వివరాలు, విగ్రహం ఎత్తు, నిమిజ్జనం చేయు తేదీ, ప్రదేశం లాంటి పూర్తి వివరాలు 5 మంది కమిటీ సభ్యులు, వారి ఆధార్ కార్డు జిరాక్సు కాపీలు తీసుకొని రావలెనని పర్మిషన్ తీసుకొకుండా విగ్రహాన్ని పెట్టిన వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని ఖాజీపేట ఎస్సై రాజ రాజేశ్వర రెడ్డి తెలిపారు.

## భావితరాల వారికి వరం చిరుధాన్యాలు

ఎంఎస్ఓ ఎం,నాగరాజు

గోపవరం,సెప్టంబర్ 14 ప్రభాతవార్త;



భావితరాలవారికి వరం చిరు ధాన్యాలు అని మండల ప్రత్యేకాదికారి మద్రిపాటి నాగరాజు అన్నారు. అనంతర ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కేవళం చిరు ధాన్యాల వల్లనే ప్రతి ఒక్కరికీ సంపూర్ణా రోగ్యం లబిస్తూం దన్నారు. చిరుదాన్యాల వల్ల రోగ నిరోదక శక్తి పెరుగుతుందన్నారు.ప్రతి రైతూ చిరుదాన్యాల సాగు పై అవగాహనను పెంపొందించుకోవాలన్నారు. రాగులు సజ్జలు కొర్రలు అండుకొర్రలు ఆరికలు లాంటి తదితర చిరుదాన్యాలను ఆహారంగా ఉపయోగించితే దీర్ఘకాలిక వ్యాదులు కూడా తొలగి పోతాయన్నారు.చిరుదాన్యాలపై పలు అంశాలను వివరించారు.

## ఎస్ఆర్ఐటీ విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:

జేఎన్టీయూఏ అనంతపురం వారు జులై/ఆగస్టు-23లో బీటెక్ 2వ సెమిస్టర్కు నిర్వహించిన పరీక్ష ఫలితాలో సాయిరాజేశ్వరి ఇన్స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ విభాగంలో తేజుస్విన 86.40%, శాలినీ 85.80%, నందవిని 82.50%, సీఎస్ఈ విభాగంలో యజ్ఞశ్రీ 86%. త్రిపురాంబంబిక 85.88%, చైతన్యలక్ష్మి, 84.4% మార్కులు సాధించి కళాశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను పొందారని ప్రిన్సిపల్ పాండురంగన్రవి తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.వెంకటేశ్వరరెడ్డి, డీన్ డా సుబ్బారెడ్డి, హెచ్ఓడీలు, అధ్యాపకులు అభినందించారు.

## జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

జాయింట్ ఫర్ డెవలప్మెంట్ వ్యవస్థాపకులు జేడీ లక్ష్మీనారా యణ ఆదేశాలకు పసుపుల వెంక టమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వినాయక చవితి సందర్భంగా పర్యా వరణ కాలుష్య నివారణలో భాగం గా ఈనెల 17న మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్లు వ్యవస్థాపకులు సుబ్బరాయుడు పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా మట్టితో తయారు చేసిన గణపతి ప్రతిమలను ప్రొద్దుటూరు ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తు న్నట్లు తెలిపారు ప్రొద్దుటూరు పట్టణంలోని విజయకుమార్ హాల్ ఎదురుగా నూతన భవనం నందు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తామన్నారు ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు పర్యావరణ కాలుష్యంపై అవగాహన కల్పించడమే తమ ముఖ్య ఉద్దేశం అన్నారు ఈ అవకాశాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గురప్ప ,శివయ్యలు పాల్గొన్నారు.

## వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి : తహశీల్దార్



చాపాడు సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

వినాయక చవితి పండుగను మండలప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని తహసిల్దార్ సుభాని, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మైనుద్దీన్ లు కోరారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు గురువారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహసిల్దార్ అధ్యక్షతన, పోలీసు, ఫైర్,విద్యుత్, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో తగు సూచనలు జాగ్రత్తలు పాటిస్తూ, ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## 30వ వార్డులో నూతన పింఛన్లు పంపిణీ



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 14, ప్రభావార్త

ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధి లోని 30 వ వార్డులో నూతనంగా మంజూరైన పింఛన్లను గురువారం వార్డు వైసిపి ఇన్చార్జి మీగడ చంద్ర శేఖర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈనెల 1వ తేదీన ఆరు మందికి నూతనంగా పింఛన్లు మంజూరయ్యాయని తిరిగి గురువారం 8 మందికి పింఛన్లు అంద జేసినట్టు ఆయన పేర్కొన్నారు. 30 వార్డులో అర్హత గల ప్రతి ఒక్కరికి పింఛ న్లు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజల వద్దకే పాలన రీతిలో జగనన్నకు చెపుదాం కార్యక్రమం

### ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి



మైదుకూరు సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

ప్రతి సోమవారం కడప కలెక్టరే ట్లో జరిగే స్పందన కార్యక్రమానికి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ వెళ్లలేని కారణంగా ప్రజల వద్దకే పాలన అనే రీతిలో జగనన్నకు చెప్పుదాం అనే కార్యక్రమమును బుధవారం, శుక్రవారంలో రెండు రోజులు మండల స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం శుక్రవారం 15 సెప్టెంబర్ మైదుకూరు మండల ఎంపీడీవో కార్యాలయం ఆవరణములో జిల్లాలోని జిల్లాస్థాయి అధికారులతో జగనన్నకు చెపుదాం అనే కార్యక్రమము జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం కలెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతుందని ఈ కార్యక్రమా నికి ఏవైనా సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ ఆసమస్యలను అర్జీ రూపంలో రాసి ఇచ్చినచో అక్కడనే పరిష్కారం అయ్యే విధంగా అధికారులు చొరవ తీసుకుంటారని అన్నారు. అలాగే 15వ తేదీ నుండి ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, ఏ.యన్ఎంలు ఇంటింటికి వెళ్లి ఇంటిలోని వారం దరి ఆరోగ్య క్షేమా సమాచారం గురించి తెలుసు కోవడం జరుగుతుం దన్నారు. ఈ నెల 16వ తేది ఉదయం 11గంటలకు మునిసిపల్ శాఖ మంత్రి ఆది మూలపు సురేష్ చేతుల మీదుగా 2కోట్ల 50లక్షల రూపాయలతో నిర్మించిన మునిసిపల్ భవనం ను ప్రారంభిస్తున్నారని అన్నారు. అనంతరము బద్వేల్ ఆర్డీఓ వెంకటరమణ జగనన్నకు చెబుదాం జరిగే స్థలం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ ఊటుకూరు రఘురామిరెడ్డి, అట్లూరి వెంకట సుబ్బారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర, పల్లపోతుల కిరణ్మయి, ఎమ్మార్వో అనురాధ, ఎంపీడీవో రమణారెడ్డి పాల్గొన్నారు.

## 341 కొత్త పింఛన్లు పంపిణీ



పెద్దమండ్యం సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

పెద్దమండ్యం మండలా నికి కొత్తగా 341పెంక్షన్లు వచ్చినట్లు ఎంపిడివో శ్రీధర్ తెలిపారు. గురు వారం స్థానికి ఎంపి డివో కార్యాల యంలో ఎమ్మెల్యే ద్వారక నాథరెడ్డి ఆదేశాల మేరకూ ఎంపిపి పూర్ణచం ద్రికా చేతుల మీదుగా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ జగన్ సంక్షేమ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించడమే లక్ష్యమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బయ్యారెడ్డి,రెడ్డెప్పరెడ్డి, భూదేవి, కంటి విశ్వనాధరెడ్డి విజయకుమారి, పద్మావతి, తిరుపాల్, విశ్వనాధ, బాషా, ఎంపిటీసీలు జయరాం, గీతారామిరెడ్డి, చంద్రా, రుక్మాగధరెడ్డి, శారదమ్మ, కార్య దర్శులు, సచివా లయ సిబ్బం దిమండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ ఆర్టీసీ డిఎం

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపో మేనేజర్ ద్వారా శుక్రవారం 12 గంటల నుంచి ఒంటిగంట వరకు డయల్ యువర్ డిఎం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ ఎ. మల్లికార్జున రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొద్దుటూరు పట్టణ ప్రజలు ప్రయాణికులు చుట్టు పక్కల గ్రామాల ప్రజల ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలకు మరియు ప్రయాణికులకు ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేసి పరిష్కరించుకొనుటకు అవకాశం కల్పించేందుకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తిగల వారు సెల్ నెం 9959225777 కు ఫోన్ చేయాలని తెలిపారు.

## గాడిచర్ల హరిసర్వోత్తమరావు 140వ జయంతి వేడుకలు



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 14, ప్రభాతార్త

ప్రొద్దుటూరు పట్టణం రామేశ్వరం లోని బాలబాలికల గ్రంథాలయంలో గ్రంధాలయ ఉద్యమ పితామహుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు 140 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్ పూలమాలలతో అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గాడిచర్ల హరిసర్వోత్తము రావు జాగీరధీ బాయి, వెంకటరావు దంపతు లకు సెప్టెంబర్ 14న కర్నూలులో జన్మించారన్నారు. 1930 నుండి రాజకీయ కార్యక్రమాలు చూసుకుంటూ తనకెంతో ప్రీతిపాత్రమైన గ్రంథాలయోద్యమం వైపు దృష్టి మరల్చారన్నారు. ఆయన గ్రందాల సంస్థకు 1934 నుండి జీవి తాంత అధ్యక్షుడిగా ఉన్నారన్నారు. ఆయన స్మారకార్థం విజయవాడలో సర్వో త్తమ భవనం వెలసిందన్నారు. కార్యక్రమంలో రవిబాబు విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షపై అధికారులతో సమీక్షా



పెద్దమండ్యం సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

జగనన్న సురక్షపై గురు వారం మండలస్థాయి అధికారులు ఆరోగ్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించినట్లు ఎంపి డివో శ్రీధర్ తెలిపారు. అక్టోబర్6 నుండి జగనన్నసురక్షా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామా ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రతిఇంటింటికి తిరుగుతూ ఆరోగ్య సమస్య లపైవిచారించి వారికివైద్య సేవలు అందించాలన్నారు. అందించిన వైద్యం వివరాలు రికార్డుల్లో పొందు పరచాలన్నారు. కార్యక్రమాన్ని అధికారులు ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని చెప్పారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ఇమ్మానూయల్, హరివర్మా, తాసీల్దార్ రాము, పంచాయితీ కార్యదర్శులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి రిలే దీక్షలు



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్ర మ అరెస్టుకు నిరసనగా ప్రొద్దుటూ రు నియోజకవర్గం టిడిపి కార్యా లయం, శివాలయం కూడలిలో గురు వారం నిరసన దీక్షలు కొనసా గించారు. టిడిపి కార్యాలయ ఆవరణలో మహిళా నేతలు దీక్షలు చేపట్టారు. శివాలయం కూడలిలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యం లో దీక్షలు కొనసాగించారు. కేవలం టిడిపి ప్రభంజనాన్ని చూసి తట్టుకోలేని సీఎం జగన్ చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వీరికి మద్దతుగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయభాస్కర్ రెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వివిఎస్ ముక్తి యార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నల్లబోతుల నాగరాజు, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శులు సుంకర వేణుగోపాల్, తాటి శ్రీనివాసుల యాదవ్, పర్ల పాడు సొరెడ్డి, కూలూరు శ్రీనివాసులు రెడ్డి, ప్రొద్దుటూరు రూరల్ మండలం రైతు అధ్యక్షుడు ఎద్దుల రామాంజనేయులు రెడ్డి, బోడెల మల్లికార్జున్ రెడ్డి, బోడేల కృష్ణారెడ్డి, గురజాల రామకృష్ణారెడ్డి, ఇంజెటి నాగయ్య, సుర సుర శ్రీనివాసులు 9వ వార్డు కరీముల్లా, పదోవార్డ్, పల్లా అంజిబాబు 28 వార్డు లక్ష్మీదేవి, 40 వార్డు లక్ష్మీదేవి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల కోసమే టిడిపితో జనసేన పొత్తు

రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి

మదనపల్లె, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రజల కోసం, ప్రజాస్వామ్యాన్ని రక్షించడం కోసం రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో జనసేన పార్టీ పొత్తు పెట్టుకొంటున్నట్లు ఆ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ వెల్లడించారని రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి తెలిపారు. గురువారం కమ్మవీదిలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో ప్రజలకు రక్షణ కరువైం దన్నారు. వైసిపి ప్రభుత్వ నియంతపు పోకడల పట్ల ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పవన్‌కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకొన్నా తూచా తప్పకుండా పాటిస్తామన్నారు. వైకాపా ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులను వేధించడమే పనిగా పెట్టుకొందన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ప్రభుత్వా నికి రోజులు దగ్గరపడుతున్నాయన్నారు. ఏ నేరం చేయకపోయినా అధికారబలంతో అరెస్టులు చేసి జైలులో పెడుతున్నారన్నారు. పవన్‌కళ్యాణ్ మద్దతుతో మదనపల్లెలోని టిడిపి నాయకులు అందరిని కలుపుకొని కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు జంగాల శివరామ్, రెడ్డప్ప గ్రానైట్‌బాబు, గడ్డం లక్ష్మీపతి, జగదీష్, జంగాల గౌతం, నారాయణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు బెయిల్ రావాలంటూ ప్రార్థనలు

మదనపల్లె, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు బెయిల్ రావాలంటూ గురువారం టిడిపి నాయకులు బసినికొండ వద్ద ఉన్న దర్గా వద్ద ప్రార్థనలు చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తనయులు దొమ్మలపాటి యశశ్విరాజ్, దొమ్మలపాటి చాణిక్యతేజ్‌లు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడం భావ్యం కాదన్నారు. రాజకీయ కక్షసాదింపుతోనే అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వానికి రోజులు దగ్గర పడుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో మదనపల్లె టిడిపి నాయకులు ఎస్.ఎం.రఫి, మేకల రెడ్డిశేఖర్, దాదూ,ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కురవంకలో కొత్త ఫించన్లు పంపిణీ

మదనపల్లె, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :



మదనపల్లె రూరల్ మండలం కురవంక గ్రామ పంచాయితీ సచివాలయం నందు గురువారం సర్పంచ్ పసుపులేటి చలపతి కొత్త ఫించన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేస్తున్న నవరత్న పథకాలు అందిస్తున్నామన్నారు. అర్హులుగా ఉండి పథకాలు పొందని వారు మళ్ళీ ధరఖాస్తు చేసుకుంటే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విజయభారతి స్కూల్‌లో హిందీ దినోత్సవం

మదనపల్లె, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :



పట్టణంలోని విజయభారతి ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ నందు హిందీ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సేతు ఆధ్వర్యంలో హిందీ డేను విజయవంతంగా జరిపారు. హిందీనందు ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంగ్లీష్, తెలుగు జాతీయ స్థాయి భాష అయిన హిందీకి ప్రాధాన్యత కల్పిస్తూ విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. హిందీ పట్ల ప్రతి ఒక్కరూ పట్టు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ షాపురూముల వేలంపాటలు వాయిదా

మదనపల్లె, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

మున్సిపాలిటికి చెందిన షాపురూములు, హోటల్ వేలంపాటలు వాయిదా పడ్డాయి. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంపాటలకు గుత్తేదారులు ఎవరూ పాల్గొనకపోవడం, వేలం పాటల్లో పాల్గొన్నవారు మద్దతుధర వేలంపాట పాడకపోవడంతో వాయిదా వేసినట్లు కమీషనర్ తెలిపారు. మున్సిపాలిటి పరిధిలో 43షాపురూములకు వేలంపాటలు నిర్వహించాల్సి ఉండగా కేవలం రెండు షాపులు మాత్రమే వేలం పాటలు జరిగాయి అన్నారు. మల్లికార్జున సర్కిల్‌లో ప్రధానంగా ఉన్న చంద్రవిలాస్ హోటల్ వేలంపాట కూడా వాయిదా వేసినట్లు ఆమె తెలిపారు.

## గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

మదనపల్లె, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి తెలిపారు. గురువారం ఎస్‌టియూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేకమంది ప్రభుత్వ అధికా రులను పాలకవర్గాల నాయకులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని చిన్నవ్యాపారం చేస్తున్నారన్నారు. అడవులను నమ్ముకొని అటవీసంపదపై జీవనం సాగించే గిరిజనులకు ప్రభుత్వ భూములు ఇవ్వాలని, భూముల కోసం ఉద్యమాలు చేస్తే అక్రమ కేసులు పెట్టడం భావ్యం కాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుమల, మాదవ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మొలకలచెరువు వద్ద రోడ్డు ప్రమాదం

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో అంగన్‌వాడి ఆయా తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం ఉదయం మొలకలచెరువు మండలంలో వెలుగుచూసింది. పోలీసుల కథనం మేరకు మండలంలోని వేపూరికోట పంచాయితీ, రాజుగారిపల్లెకు చెందిన అరవింద్ భార్య విజయలక్ష్మి(31) ద్విచక్రవాహనంలో అంగన్‌వాడీ స్కూల్ వద్దకు వెలుతుండగా ఆటో అడ్డురావడంతో అదుపుతప్పి కిందపడి తీవ్రంగా గాయపడింది. 108 సిబ్బంది బాధితురాలిని చికిత్సల కోసం వెంటనే మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## ఉరేసుకొని యువకుడు ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

కుటుంబ కలహాలతో ఉరి వేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. పట్టణంలోని క్రిష్ణానగర్‌లో కాపురం ఉండే మస్తాన్(30) కుటుంబ సభ్యులతో గొడవపడి మనస్థాపానికి గురయ్యాడు. తాను ఉంటున్న గదిలో ఉరి వేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో, కటుంబీలకులు గమనించి బాధితున్ని చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో తిరుపతికి తరలించారు.

## మదనపల్లెలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి రిలేదీక్షలు

మదనపల్లె, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:



షెడ్యూల్ కులాల ఎస్‌సి వర్గీకరణ చట్టబద్ధత కొరకై గురువారం మదనపల్లె తహశీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి రిలేనిరాహర దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆరేటివాసు, జిల్లా అధికార ప్రతినిధి వై.రవీంద్ర, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రెడ్డిశేఖర్‌లు మాట్లాడుతూ ఈనెల 18నుంచి 22వ తేది వరకు జరుగు పార్లమెంటు సమావేశాల్లో ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ రిలేదీక్షలు చేపట్టడం జరిగిందన్నారు. మహాజననేత మందక్రిష్ణ మాదిగ ఆదేశాల ప్రకారం ఈ దీక్షలు కొనసాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజా, బండ్రేవు రమణ, కొండప్ప, లక్ష్మీపతి, రమణ, మంజునాథ్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో అరుదైన చికిత్స



మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో గురువారం అరుదైన చికిత్స నిర్వహించి గడ్డను తొలగించారు. పట్టణంలోని జిల్లా ఆసుపత్రిలో అండాశయంలో ఉన్న సుమారు 5కిలోల గడ్డను శస్త్ర చికిత్స చేసి తొలగించారు. ఈ శస్త్ర చికిత్సలో పాల్గొన్న డాక్టర్లు హరగోపాల్, రామానుజుల నాయక్, అనస్తి బృందాన్ని మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ పద్మాంజలి అభినందించారు.

## స్కూల్‌గేమ్స్ పెడరేషన్ కబాడి సెలక్షన్

రామసముద్రం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

రామసముద్రం మండలం కేసిపల్లెలో గురువారంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్‌గేమ్స్ పెడరేషన్ ఆధ్వర్యంలో కబాడి సెలక్షన్స్ నిర్వహించారు. ఈ క్రీడాపోటీలకు మండలంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనపరచిన వారికి బహమతులు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో కెసిపల్లె హెచ్‌ఎం నారాయణరెడ్డి, పీఈటిలు పాల్గొన్నారు.

## జడ్పిహైస్కూల్‌లో హిందీ దినోత్సవం

రామసముద్రం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :



మండలంలోని జడ్పిహైస్కూల్, ఆదర్శపాఠశాలల్లో జాతీయ హిందీ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని హెచ్‌ఎం చిట్టిబాబు, ప్రిన్సిపాల్ మునిస్వామినాయక్ ఆధ్వర్యంలో పిల్లలకు పోటీలు నిర్వహించి ఇందులో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా హిందీ టీచర్ ఆయేషా,జయలక్ష్మిలు మాట్లాడుతూ జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా హిందీని దేశభాషగా పెట్టడం గర్వకారణమన్నారు. ప్రతి విద్యార్థి తెలుగు, ఇంగ్లీష్‌లతో పాటు హిందీబాషాను నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్టిబాబు, గాయత్రి, నాగరాజు, నారాయణస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉలవలు, నూతన పింఛన్లు వైస్ ఎంపిపిచే పంపిణీ

రామసముద్రం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :



రామసముద్రం మండల కేసిపల్లె సచివాలయంలో వైస్ ఎంపిపి రమణారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఉలవులు, పెన్షన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశెనగ పంటకు ప్రత్యామ్నాయంగా రైతు లకు 80శాతం రాయితీపై ఉలవులు పంపిణీ చేశారు. నూతనంగా మంజూరు చేసిన పెన్షన్‌లను గ్రామ సచివాలయంలో పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి అర్‌బికే ఛైర్మెన్ క్రిష్ణమూర్తి, గంగప్ప, వెంకటరమణ, వైసిపి నాయకులు బాబు, రైతులు పాల్గొన్నారు.

## చెన్నై సాఫ్ట్‌టెక్ కంపెనీతో మిట్స్ ఎంఓయు

కురబలకోట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :



చెన్నైకు చెందిన ఇన్స్‌పైర్ సాఫ్ట్‌టెక్ కంపెనీతో మిట్స్‌కళాశాల అవగాహన ఒప్పందం కుదుర్చ కొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఆ కంపెనీకి చెందిన సిఈఓ, పౌండర్ డాక్టర్ కార్తీయభాను మిట్స్‌కళాశాలకు చెందిన సిఎస్‌ఈ ఇంటలిజెన్స్ విభాగాదిపతి డాక్టర్ తొక్కనాదం అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ అవగాహన ఒప్పందం వల్ల విద్యార్థులకు ఇంటర్నషిప్‌లు, ప్రాజెక్టులు, ప్లేస్‌మెంట్లకు అవకాశాలకు దోహదపడుతుందని ఆయన తెలిపారు. అధ్యాపకులకు ప్యాకల్టి డెవలప్‌మెంటు ప్రోగ్రామ్‌లకు ఈఒప్పందం, కలిసి వస్తుందని ప్రిన్సిపాల్ తెలపారు.

## నారాయణ పాఠశాలలో హిందీ భాష దినోత్సవం

రాయచోటి,సప్టంబర్14,ప్రభాత వార్త:

పట్టణంలలోని నారాయణ పాఠశాలలో గురువారం హిందీ బాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాటశాల ఎజీయం శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టంబర్ 14న హిందీ బాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. హిందీ బాష విషిష్టతను తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఖాదర్ వల్లీ మాట్లాడుతూ 1949 సెప్టంబర్ 14న మన రాజ్యాంగం హిందీ బాషను జాతీయ బాషగా గుర్తించిందన్నారు. అప్పటి నుండి మనం ప్రతి సంవత్సరం హిందీ బాష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమమంలో ఉపాద్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విశ్వనాథ నాయక్‌పై అక్రమ కేసులు ఎత్తివేయాలి

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:



గిరిజనుల బిడ్డల కోసం రాత్రిం బవళ్లు కష్టపడుతూ భూ పోరాటాలు చేస్తున్న విశ్వనాథ నాయక్‌పై అక్రమ కేసులు ఎత్తివేయాలని రైల్వేకోడూరు నియోజకవర్గ సీపీఐ నాయకులు జ్యోతి చిన్నయ్య నాగేశ్వరరావు నాగమణి డిమాండ్ చేశారు. ఏవైనా సమస్యలుంటే ఫారెస్టు అధికారులు సానుకూలంగా చర్చించి సమస్యలు పరిష్కరించుకోవాలని ఒకే సారి దళితులపైన కేసులు ఏమిటని వారు ప్రశ్నిం చారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి పేదవాడికి భూములు ఉండాలని ఆ భూముల కోసం దళితులు పోరాడుతుంటే అధికారులు కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తపాలా శాఖ పథకాలు సద్వినియోగం చేసుకోండి

లక్కిరెడ్డి పల్లె,సప్టంబర్14,ప్రభాత వార్త:



కేంద్ర ప్రభుత్వ సంస్థ తపాలా శాఖలోని పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని లక్కిరెడ్డి పల్లె సిఐ వరప్రసాద్ ప్రజలను కోరారు. లక్కిరెడ్డిపల్లె సబ్ పోస్టాపీసు ఆవరణంలో గురువారం జనంలోకి మనం కార్యక్రమానికి సిఐ ముఖ్య అధిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మకానికి మారు తపాలా శాఖ అని తెలిపారు. జీవిత భీమా పాలసీలు, ఇండియా పేమెంట్ బ్యాంకులను ఉపయోగించుకోవాలని ఆయన తెలి పారు. ఎక్కువ వడ్డీలలో చిన్న మొత్తాల పొదుపు పథకాలు ఉన్నాయని తెలి పారు. ఈ కార్యక్రమమంలో బిటిపల్లె లక్కిరెడ్డిపల్లె, రామాపురం సబ్ పోస్టా పీసు పరిధిలోని గ్రామీణ తపాలా ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉరి వేసుకొని వ్యక్తి మృతి

రామాపురం, సెప్టెంబర్ ప్రభాత వార్త:



మండలంలోని చిట్లూరు కస్పాకు చెందిన జత్తల ఆంజనేయులు (42) అనే వ్యక్తి ఉరి వేసుకొని గురువారం మృతి చెందినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథకం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చిట్లూరు పంచాయతీ కస్పాకు చెందిన బత్తల ఆంజనేయులు గత కొన్ని నెలలుగా మందు తాగుతూ ఆరోగ్యన్ని పాడు చేసుకుని జీవితం పై విరక్తి చెంది శనివారం రాత్రి మందు తాగి ఇంట్లోకి వెళ్లి డోర్ వేసుకొని ఉరి వేసుకున్నాడని మరుసటి రోజు ఉదయం 9గంటలకు అతని కుమారుడు ఇంకా నిద్ర లేవలేదంటూ తలుపు తట్టగా అప్పటికే అతని తండ్రి చనిపోయాడని బాదితులు తెలిపారు. మృతునికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. శవాన్ని శవ పరీక్షకై లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

– క్రీడలను ప్రారంభించిన ముక్కా సాయివికాస్‌రెడ్డి

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:



విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ముక్కా సాయి వికాస్‌రెడ్డి సూచించారు. గురువారం మండల పరిధిలోని ముక్కవారిపల్లె గ్రామంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించినప్పుడే క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉద్దేశాన్ని కలిగిస్తాయని ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలను కూడా ఆడాలని తద్వారా ఉన్నత స్థానాలు చేరుకోవచ్చున్నారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సర్పంచ్ అరవ శ్రీధర్, మధుసూదన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రమణ, రాజు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైసీపీని గెలిపించాలి

– ఎమ్మెల్యే చింతల

కలికిరి, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ సీఎంగా జగన్‌మోహనరెడ్డిని గెలిపించాలని పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి అన్నారు. ఇటీవల ప్రభుత్వం కలికిరి మండలంలోని అర్హులైన వృద్ధులకు, వికలాంగులకు వింతువులకు మంజూరు చేసిన 428 పింఛన్లు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. వాలంటీర్లకు ప్రభుత్వం ప్రతిభను బట్టి ఎంపిక చేసిన వారికి ఆర్థిక సాయంతో పాటు జ్ఞాపికలు అందించి దుశ్శాలు వాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం దివ్యాంగులకు మంజూరు చేసిన ట్రైసైకిళ్లను ఎమ్మెల్యే దివ్యాంగులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మళ్లీ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రాకుంటే వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ రద్దు అవుతుందని ప్రతి ఒక్కరూ జరగనున్న ఎన్నికల్లో వైసీపీకి ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో కలికిరి మండలం ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, కలికిరి మండలం వైసీపీ కన్వీనర్ చింతల రమేష్ కుమార్‌రెడ్డి, జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి వి.హరి, కలికిరి మండలం ప్రత్యేక ఆహ్వానితులు ఎస్.శివాజీ, రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి ఆగ మోహిద్దీన్, నాయకులు మద్దిరాళ్ల మల్లికార్జున, వి.రామిరెడ్డి, మైనార్టీ నాయకులు ఇస్తిక్ అహ్మద్, కలికిరి పంచాయతీ వార్డుమెంబర్ వేంపల్లె ఖాదర్‌బాషా, కలికిరి మండల సచివా లయాల కన్వీనర్ రెడ్డప్ప, కలికిరి మండలం జేఏసీ అధ్యక్షులు ఎంఐ హనీఫ్, ఎంపీటీసీ బోగేష్, జిల్లా డీపీఎంఓ డా.లోకవర్ధన్, ఎంపీడీవో గంగయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## వైయస్ఆర్ ఎఎఫ్ఏయూలో బిఆర్‌కె కోర్సుకు కౌన్సిల్ అనుమతి

వైవీయూ సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వ విద్యా లయంలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్చిటెక్చర్ కోర్సులో 2023-24 విద్యా సంవత్సరా నికి గాను ప్రవేశాలు నిర్వహించుకు నేందుకు కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ వారు అనుమతులు మంజూరు చేశారు. 5 సంవత్సరాల ఫుల్‌టైం కోర్సు లో 40 సీట్లలో ప్రవేశాలు పొందేందుకు అనుమతులు జారీచేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. బీ.ఆర్క్ కోర్సు నిర్వహణకు అనుమతులు జారీ చేయడం పట్ల విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సి. సురేంద్రనాథ్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

## సిడిసి డీన్ కార్యాలయం తనిఖీ చేసిన వీసి

వైవీయూ సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్ విశ్వవిద్యాలయంలోని కళాశాలల అభివృద్ధి మండలి (సి డి సి) డీన్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో ఉద్యోగుల హాజరు, రికార్డులను పరిశీలించారు. డిగ్రీ, బిఈడి, లా కళాశాల రికార్డులను చూశారు. సిడిసి డిన్ ఆచార్య వై సుబ్బరాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## వీల్ ఛైర్ వితరణ

కేవి.పల్లె, సెప్టెంబరు 14 ప్రభాతవార్తః



మండలంలోని గర్నిమిట్ట పీహెచ్‌సీలో ఉపయోగించడానికై స్థానిక కుమ్మరిపల్లె గ్రామ వాస్తవ్యులు రావూరి రెడ్డెన్న జ్ఞాపకార్థం వారి మనవుడు సందీప్ వీల్ ఛైర్ బహుకరించినట్లు వైద్యాధికారి డాక్టర్ శ్యామల పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగులకు ఎంతో ఉపయోగకరమైన వీల్‌ఛైర్ బహుకరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేష్మా, స్థానికులు మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మార్పీయస్ రిలే నిరాహారదీక్షలు ప్రారంభం

ఎస్సీ వర్గీకరణ మాధ్యేయం

ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండికోట వెంకటేష్



కేవి.పల్లె, సెప్టెంబరు 14 ప్రభాతవార్తః

మహాజన నేత మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కొరకై రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా పీలేరు నియోజకవర్గం కేవి.పల్లె మండలం తహశీల్దారు వారి కార్యాలయం ముందు ఎంఎస్‌పీ మండల కన్వీనర్ దొడ్డి వెంకటాచలపతి, ఎమ్మార్పీయస్ మండల ఇన్‌చార్జి వంగళ్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు గురువారం ప్రారంభించడం జరిగింది. ఈదీక్ష శిబిరంలో ముఖ్య అతిథులుగా గండికోట వెంకటేష్ హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు 18వ తేదీ నుంచి 22వ తేదీ వరకు జరుగు ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను చట్టబద్ధత కల్పించాలని డిమాండు చేస్తూ మాదిగ ఉపకులాలకు విద్యా ఉద్యోగ రంగాల్లో సంపూర్ణతమైన న్యాయం చేసే దిశగా ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారి పార్టీ ఎంపీలు ద్వారా కచ్చితంగా మాదిగలకు మాదిగ ఉపకులాలకు న్యాయం చేసే దిశగా భాజాపా పై ఒత్తిడి తీసుకొచ్చే విధంగా వైఎస్సార్ సీపీ ఎంపీలకు సూచన ఇవ్వాలని జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకుంటూ తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ గౌరవ సలహాదారులు ముల్లంగి గురవయ్య, ఎంఎస్‌పీ సలహాదారు అమతపురి నాగేశ్వర, వెంకటరమణ, హేమంతకుమార్, ఎంఈఎఫ్ నాయకులు శ్రీరాములు, వీరాంజనేయులు రాజేష్, మదనమోహన్, వెంకటరమణ, అశోక్, చందు, పాల్గొన్నారు.

## ఆదర్శ ఉద్యోగులకు అభినందన



పీలేరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్తః

ఆగస్టు నెలకు సంబంధించి పీలేరు డిపోలో ఆదాయం ఇంధన పొదుపులో ప్రతిభ చూపిన ఉద్యోగులను డీఎం బండ్లకుమార్ అభినందించారు. ఈసందర్భంగా గురువారం మరమ్మతుల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ మనుగడకు ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేయాలని అందుకు ఆదర్శ ఉద్యోగులే నిదర్శనమన్నారు. ఎక్స్‌ప్రెస్ సర్వీసులో బీవి.రమణ, పల్లెవెలుగు సర్వీసులో జీ.ఆర్.నాయుడు టిమ్ సర్వీసులో పీవి.రమణలు ఇందన పొదుపులో ప్రతిభచూపారు. వీరికి డీఎం బండ్ల కుమార్ నగదు పురస్కారాలు అందజేశారు.కార్యక్రమంలో ఎంఎఫ్ హరినాదరెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పేదలకు సరకులు పంపిణీ



పుల్లంపేట, సెప్టెంబరు 14 ప్రభాతవార్త

పుల్లంపేట మండలం వత్తలూరు పంచాయతి ఈడిగపల్లెలో ఓ వ్యక్తి పెళ్లిరోజు సందర్భంగా నిరుపేదలకు నిత్యావసర సరకులను గురువారం పంపిణీ చేయడం జరిగింది. ఈడిగపల్లెకు చెందిన బోదనపు సుబ్రమణ్యం, ఆయన భార్య అమ్ములు పెళ్లిరోజు సందర్భంగా పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవాసంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం సభ్యులు మురళి మాట్లాడుతూ కుటుంబంలో జరిగే శుభకార్యక్రమాల్లో అవనసరంగా ఇతరత్ర ఖర్చులు చేయకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం మంచిదని అన్నారు. ప్రతిఒక్కరు ఈ విధంగా నిరుపేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తే కొంతవరకు మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ పోస్ట్‌మేన్ వెంకటేశ్వర్లు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టిగణపతిని ప్రతిష్టిద్దాం

అర్బన్ సీఐ యుగంధర్




బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

మట్టి గణపతిని ప్రతి ఒక్కరం ప్రతిష్టించి పర్యావరణానికి హానికరమైన ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ని వాడకుండా అందరం పర్యావరణాన్ని కాపాడుకుందామని బద్వేల్ అర్బన్ సిఐ పి యుగంధర్ తెలిపారు. డివైఎఫ్ఐ జిల్లా కమిటీ అధ్వర్యంలో ముద్రించిన మట్టి గణపతిని ప్రతిష్టిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం పోస్టర్ ను గురువారం స్థానిక బద్వేల్ అర్బన్ స్టేషన్ నందు అర్బన్ సిఐ యుగంధర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బద్వేల్ అర్బన్ సిఐ మాట్లాడుతూ ప్రస్తుతం పర్యావరణం అనేక రకాల రీతిలో కాలుష్యం అవుతూ రోజు రోజుకు జీవావరణానికి ప్రమాదకరస్థాయిలో ఏర్పడిందని దీనిని పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అన్నారు. అందులో భాగంగా రేపు జరగబోయే వినాయక చవితి అందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని ముఖ్యంగా పర్యావరణానికి హానికరమైనటువంటి ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ లాంటి వాటిని దూరంగా ఉంచి పర్యావరణానికి మంచిదైనటువంటి మట్టి గణపతి విగ్రహాలను ప్రతి ఒక్కరు ప్రతిష్టించి పర్యావరణం కాలుష్యం కాకుండా చూసుకోవడానికి అందరూ భాగస్వాములు కావాలని ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు డివైఎఫ్ఐ యువజన సంఘం నాయకత్వానికి అభినందనలు అన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ యువజన సంఘం డివైఎఫ్ఐ పోరాటాలు మాత్రమే కాదని ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తుంది అన్నారు.ప్రస్తుతం పర్యావరణం కాలుష్యం తీవ్ర స్థాయిలో వుంది అన్నారు.దేశంలో మెట్రో లాంటి నగరాలు పర్యావరణ కాలుష్యము ప్రమాద స్థాయిలో వుందని గణాంకాలు చెబుతున్నాయి అన్నారు.ఇటువంటి సందర్భంలో అందరూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన భాధ్యత వుంది అన్నారు.అందుకే డివైఎఫ్ఐ యువజన సంఘం మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్టిద్దాం పర్యావరణాన్ని కపడుదాం అన్న నినాదంతో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.అందరం మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించి ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాన్ని వాడవద్దు అన్నారు.కార్యక్రమంలో. డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే. మస్తాన్ షరీఫ్, గంగనపల్లి నాగార్జున, పట్టణ నాయకులు సురేంద్ర, ఇమ్మానియేలు, యువరాజు, రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కుటుంబ సమేతంగా కలిసిన టీటీడీ సభ్యులు యానాదయ్య

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:



సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్, టీటీడీ పాలకమండలి సభ్యులు సిద్ధవటం యానాదయ్య సీఎం క్యాంప్ కార్యాలయంలో తన కుటుంబ సభ్యులతో కుటుంబ సమేతంగా కలిశారు. తనకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా అవకాశం కల్పించినందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### సీఐ యుగంధర్

బద్వేల్ అర్బన్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:



ప్రతి విద్యార్థి మనకున్న చట్టాలను అవగాహన చేసుకొని ముందుకెళ్తే వారికి రక్షణగా ఉం టుందని సీఐ యుగంధర్ అన్నారు. పట్టణంలోని గురుకు లం పాఠశా లలో చట్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ విద్యార్థులతో మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అనేక ప్రమాదాల నుంచి రక్షించుకోవాలంటే చట్టాలపై మహిళలు, విద్యార్థులు అవగాహ న కలిగినప్పుడే వారికి రక్షణగా చట్టాలు ఉపయోగపడతాయన్నారు. మహిళలు సమాజంలో ఇబ్బందులకు గురవుతున్నట్లు ప్రభుత్వాలు గుర్తించే వారికోసం ప్రత్యే కంగా చట్టాలు తీసుకొచ్చారని వాటిని ఉపయోగించుకోవాల్సి న అవసరం ఉంద న్నారు. విద్యార్థులు ర్యాగింగ్, కళాశాలలో ఉపాధ్యాయుల నుంచి వచ్చే సమస్యలను ఎదుర్కొని ముందుకు వచ్చి ఫిర్యాదు చేసినప్పుడే వారికి చట్టాలు అండగా ఉండడమే కాకుండా పోలీసు రక్షణ ఉంటుందన్నారు. విద్యార్థు లు, మహిళలు ధైర్యంగా ముందుకు వెళ్లాల్సి న బాధ్యత ఉందన్నారు. విద్యాబోధనలో ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా ఉండాలన్నారు. దిశ యాప్‌తో పాటు అనేక చట్టాలు కల్పించిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సి పల్ సునీతతో పాటు పలువురు విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీభువన విద్యాలయంలో ఘనంగా హిందీ దివస్ వేడుకలు

పీలేరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్తః

స్థానిక చిత్తూరు మార్గంలో ఉన్న శ్రీభువన విద్యాలయంలో హిందీ దివస్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కరెస్పాండెంట్ ఉమా రమాదేవి ప్రిన్సిపాల్ గుణలక్ష్మీ, హిందీ ఉపాధ్యాయునులు సమీర్ సుల్తానా, దుర్గా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబరు 14న హిందీని దేశ అధికార బాషగా స్వీకరించినందుకు గుర్తుగా హిందీ దివస్ లేదా జాతీయ హిందీ దినోత్సవాన్ని జరుపుకుంటారు. హిందీబాష ప్రాముఖ్యతను తెలిపేందుకు మొదటి హిందీ దివస్ సెప్టెంబరు 14, 1953న నిర్వహించారు. భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 1977లో ఐక్యరాజ్య సమితిలో హిందీ లో ప్రసంగం చేయడం గమనార్హం. బాష పట్ల ఆయన మద్దతును ఇలా తెలియజేశారు. అనంతరం విద్యార్థులు దేశ భక్తిగీతాలు హిందీలో పాడి అలరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు వనజ, రాఘవరెడ్డి, జయచంద్ర, శ్యాముల్, కష్ణకుమారి, రమేష్, హరి పాల్గొన్నారు.



















## నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటలపోటీలు ప్రారంభం

పీలేరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్తః



నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు పట్టణంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం ఉదయం ప్రారంభమైయ్యాయి. ఈపోటీలు మూడు రోజులు పాటు జరుగుతాయి. మొదటి రోజు వాలీ బాల్, బాల్‌బ్యాడ్మింటన్, షెటిల్, బాడ్మింటన్, టెన్నీకాయిట్ ఆటల పోటీలు జరిగాయి. పై స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నియోజకవర్గ స్థాయి పోటీలకు సమన్వయకర్తగా వ్యాయామ ఉపాధ్యాయులు నారాయణరెడ్డి వ్యవహరించారు. పై కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, హెచ్ఎం శివశంకరయ్యలు పాల్గొన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల అధ్యక్షులు రమేష్‌బాబు పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతోనే మానసికోల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెంపొందించుకోవచ్చన్నారు. చదువుతో పాటు క్రీడలలో రాణిస్తే విద్యార్తులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈక్రీడలలో రాణించిన జట్లను జిల్లాస్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. పై కార్యక్రమానికి విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు చెన్నముని సహకరించారు. కార్యక్రమంలో సంపూర్ణమ్మ, ఉషారాణి, సహదేవనాయక్, నరేంద్రరెడ్డి, మోహన్‌రెడ్డి, రియాజ్, ఆర్ముగం, కేజీబీవీ గురుకుల ఏపీ మోడల్‌స్కూల్ నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉద్యాన్‌శాఖ సలహా కమిటీ సభ్యులు విస్తత పర్యటన

పీలేరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్తః



రాష్ట్ర ఉద్యాన శాఖ సలహా కమిటీ సభ్యులు, కడప జిల్లా వ్యవసాయ సలహా కమిటీ అధ్యక్షులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి గురువారం పీలేరు మండలంలో విస్తతంగా పర్యటించారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు బోదేషావలి విజ్ఞప్తి మేరకు పీలేరులో పర్యటించారు. ఈసందర్భంగా చిరుధాన్యాలు ప్రాసెసింగ్ యూనిట్‌కోసం ఆయిల్ సీడ్స్ ప్రాంగణంలో కేటాయించిన ఎకరా భూమి, ఏపీఐఐసీ లేఅవుట్‌లో ఫుట్‌పార్కు కోసం కేటాయించిన 30 ఎకరాలను పరిశీలించారు. పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ పథకాలను విస్తతంగా ప్రచారం చేసిన స్థానిక సీఎన్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమైయ్యారు. అనంతరం పీలేరు మండల పంచాయతీ కుమ్మరిపల్లె వద్ద ఇంటిగ్రేటెడ్ మేనేజ్‌మెంటు పద్దతిలో సాగుతున్న వంగతోటను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు బోదేషావలి నేతత్వంలో సాగుతున్న పంటలను పరిశీలించి ఆపద్దతులను తమ జిల్లాలో అమలు చేసే విధంగా అధ్యయనం చేసేందుకు వచ్చారన్నారు. పీలేరులో చిరుధాన్యాలు, ఫుట్‌పార్కు కోసం ప్రభుత్వ స్థలాలు కేటాయించడం ఎంతో శుభపరిణామంఅన్నారు. ప్రభుత్వం ఆశిస్తున్నట్లు అనేక పరిశ్రమలు పీలేరుకు వస్తాయని తద్వారా పీలేరు ప్రాంతమే కాకుండా జిల్లాలోని రైతాంగం పండించే పంటలను మంచి ధరలకు లభిస్తాయన్నారు. త్వరలోనే మరలా పీలేరులో పర్యటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బోదేషావలి ఏడీ రమణరావు, ఏవోలు రమాదేవి, కరుణాకర్, ఏఈఓ నజీర్, దరహాస్, సీఎన్ఆర్ కళాశాల కరెస్పాండెంట్ విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో వెనకడుగు ప్రసక్తే లేదు

పులివెందుల రూరల్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :



ప్రభుత్వానికి ఎన్ని అవరోధాలు ఎదురైనప్పటికీ సంక్షేమ పథకాల అమలులో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. పట్టణ పరిధిలో కొనసాగుతున్న గడపగడపకు వైకాపా ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఇస్లాంపురం వార్డు పరిధిలోని ప్రాంతాలలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయాల ప్రాంతాలలో ఇస్లాంపురం వీధుల్లోని ప్రతి ఇంటి గడపకు వెళ్లి ప్రతి ఒక్కరి కుటుంబానికి జగనన్న ప్రభుత్వంలో జరిగిన మంచిని వైఎస్ మనోహర్‌రెడ్డి ప్రజలకు తెలిపారు. అలాగే భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలకు మద్దతు నిలవాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను అధికారుల ద్వారా పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్, సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధ్‌రెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ చిన్నప్ప, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ హాఫీజ్, ఒతూరు రసూల్, కౌన్సిలర్లు పార్నపల్లె కిషోర్, ఖాదర్‌బాషా, సిద్దయ్య, రంగనాయకులు, రవి, కోఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి, వెంకట సుబ్బయ్య, పద్మనాభరెడ్డి, అంకాలమ్మ దేవస్థాన ఛైర్మన్ నాగేంద్రప్రసాద్, జేసీఎస్ ఇన్‌ఛార్జి చంద్రమౌళి, మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి, కోళ్ల భాస్కర్, రాజేష్ నాయుడు, సంపత్, చాగలేటి జయ, గంగరాజు, గంగిరెడ్డి, సీఐ రాజు, ఏఎస్ఐ చంద్రశేఖర్, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, అభిమానులు, మాజీ కౌన్సిలర్లు, బూత్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయకచవితి ఉత్సవాలు

పీలేరు, సెప్టెంబరు 14ప్రభాతవార్తః



స్థానిక పోలీసు స్టేషన్‌ను ఎస్పీ కష్ణారావు గురువారం ఆకస్మికంగా తనికీచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వినాయకచవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ కష్ణారావు అన్నారు. గురువారం మొదటి సారిగా ఎస్పీ పీలేరుకు విచ్చేసి పోలీసు స్టేషన్ సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకచవితి సందర్భంగా ఆయా కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన ఉత్సవ విగ్రహావాలు వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పండుగ జరుపుకోవాలని సూచించారు. అనంతరం పోలీసు స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. బాధితులకు సత్వరం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ తెలిపారు. ఎస్పీ వెంట డీఎస్పీ మహబూబ్‌బాషా,సీఐ మోహన్‌రెడ్డి, ఎస్సై నరసింహుడు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులు చిరస్మరణీయం

### బిజెపి నాయకుడు సాయిలోకేష్

నందలూరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా నందలూరు మండలంలోని చింతకాయలపల్లి గ్రామానికి చెందిన తట్టా వెంకట రాఘవాచార్యులు, ఆండాలమ్మలు మన స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశంలో విదేశీ సామ్రాజ్యవాదులు పాలనను, వారి వలసవాదాన్ని అంతం చేయడానికి అవిశ్రాంతంగా పోరాడారు. బ్రిటీష్‌వారి ఆధిపత్యాన్ని అంతం చేయడానికి వ్యతిరేకంగా పోరాడినందుకు వారిని అరెస్ట్ చేసి జైలులో పెట్టారు. మనదేశం కోసం ప్రాణత్యాగం చేసిన మన స్వాతంత్ర్య సమరయోధులు, వీరజవాన్ల స్మారకార్థం ప్రధానమంత్రి నరేంద్రమోడి న్యూఢిల్లీలో అమృతవనం నిర్మిస్తున్నారు. గురువారం మెరిమాటిమెరిదేశ్ కార్యక్రమంలో భాగంగా భాజపా రాజంపేట నాయకులు, కార్యకర్తలు, స్వాతంత్ర్య సమరయోధులైన తట్టా వెంకటరాఘవాచార్యులు, ఆండాలమ్మ మనవడు మురళీస్వామి ఇంటికి వెళ్లి ఆయనతో పాటు స్థానిక గ్రామస్థుల నుంచి అమృతవనానికి కొంత మట్టిని కలశంలో సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్, రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, రాష్ట్ర మైనార్టీ మోర్చ ఉపాధ్యక్షుడు షబ్బీర్‌అహ్మద్, మహిళా మోర్చ నాయకురాలు సునీత, సీనియర్ నాయకులు స్వామి విఠలచార్య, ఆదినారాయణ, అభిషేక్, గోపాల్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతకు ప్రతీక హిందీ



బద్వేల్ అర్బన్, సెప్టెంబరు 14 ప్రభాతవార్తః

విభిన్న భాషల సమహారంగా ఉన్న భారతదేశంలో జాతీయ సమైక్యతకు ప్రతీకగా హిందీ కొనసాగుతున్నదని చెన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమాకాంత్ పేర్కొన్నారు.బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం హిందీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమాకాంత్ మాట్లాడుతూ మన జాతీయ భాషగా పేరుగాంచిన "హిందీ" భాషకు సెప్టెంబర్ 14న ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. విద్యార్థులు మాతృభాష తర్వాత హిందీ భాష పట్ల మక్కువను పెంచుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. హిందీ భాషోపాధ్యాయులు ఎస్.గౌస్ బాషా మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో హిందీ భాష దేశ ప్రజలందరినీ ఏకం చేసి, వారి భావాలను పంచుకోవడానికి దోహద పడిందన్నారు. హిందీని దేశంలోనే కాక, మారిషస్, న్యూజిలాండ్, అమెరికా, ట్రినిడాడ్ వంటి దేశాలలో కూడా ఎక్కువగా మాట్లాడుతున్నారన్నారు. ప్రపంచంలో 150 కంటే ఎక్కువ యూనివర్సిటీలు హిందీకి సంబంధించిన కోర్సులను నిర్వహిస్తున్నాయన్నారు. భారత మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి హిందీ భాషలో ఐక్యరాజ్యసమితిలో మాట్లాడి హిందీ భాషా మాధుర్యాలను ప్రపంచానికి తెలియజేయడం జరిగిందన్నారు. అలాంటి భాషను ఆదరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో రాణించాలంటే మాతృభాషతో పాటు జాతీయ భాష అయిన హిందీ భాష పై పట్టు సాధించాలన్నారు. హిందీ భాష పై పట్టు ఉంటే ప్రపంచంలో ఎక్కడైనా రాణించవచ్చున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హిందీ భాషా ప్రాముఖ్యతను పెంచేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం హిందీ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు హిందీ ఉపాధ్యాయులు ఎస్.గౌస్ బాషా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ మాదన విజయ కుమార్, ఉపాధ్యాయులు పి.సుబ్రహ్మణ్యం, టి.పెంచలయ్య, ఆర్.వెంకటసుబ్బయ్య, పి.సుబ్బరాయుడు, ఎస్ వరలక్ష్మి, వై.రామ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మోసపోయిన జనసైనికులు

వేంపల్లె, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీకి వత్తాసు పలుకుతూ జనసేన పార్టీని స్థాపించిన పవన్‌కల్యాణ్ మరోసారి ఆ పార్టీ జనసైనికులను మోసం చేశారని ఏపీ హజ్ హౌస్ కమిటి డైరెక్టరు మునీర్ పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలోని వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీని ఏర్పాటు చేసి కార్యకర్తలను మోసం చేసే బదులు టీడీపీలో చేరి చంద్రబాబు భజన చేయడం ఉత్తమం కాదా అని ఆయన ప్రశ్నించారు. కార్యకర్తలను, కాపు సామాజిక వర్గాన్ని మభ్యపెట్టడం ఎందుకుని నిలదీశారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఏపీ స్కిల్ స్కామ్ కేసులో రిమాండ్ జైలుశిక్ష అనుభవిస్తున్న చంద్రబాబును పవన్‌కల్యాణ్ కలవడం పై జనసైనికులు నిలదీయాలని సూచించారు. తప్పు చేసిన వారు ఎవరైనా నిలదీస్తాను, ప్రశ్నిస్తాను అని సోదిచెప్పే పవన్‌కల్యాణ్ నేడు సాక్ష్యాధారాలతో స్కిల్‌స్కామ్ కేసు ప్రధాన నిందితుడైన చంద్రబాబుకు మద్దతు పలకడం సిగ్గుచేటన్నారు. మళ్లీ జగన్ సీఎం అయితే వీరిద్దరి భవిష్యత్తు శూన్యం అవుతుందని తెలిసి, ప్రజా భవిష్యత్తు కోసం కలిశామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిసినప్పటికీ వచ్చే ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టిల అండతో తిరిగి సీఎం జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు.

## జీవితాంతం జగనన్నను గుర్తు పెట్టుకోవాలి

### ప్రతి ఇంటి సంక్షేమం జగనన్న తోనే సాధ్యం

పీలేరు, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :



వాలంటీర్ల జీతాల పెంపు పంచాయతీ కార్మికుల ఉద్యోగ భద్రతపై అసెంబ్లీలో చర్చిస్తా నూతన పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి పీలేరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్తః పంచాయతీ కార్యాలయంలో మండల పరిధిలో నూతనంగా మంజూరైన పింఛన్లు పంపినీ కార్యక్రమం గురువారం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి విచ్చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జీవితమంతా జగనన్నను గుర్తుపెట్టుకోవాల్సి న విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న వ్యక్తి మన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సర్పంచి హబీబ్‌బాషా విన్నపం మేరకు వలంటీర్ల జీతాల పెంపు పంచాయతీ కార్మికుల ఉద్యోగ భద్రతపై రానున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు తీసుకువస్తానన్నారు. ఎంపీడీఓ మురలీమోహన్‌రెడ్డి, తహశీల్దారు ధనుంజయులు పనితీరు బాగుందని వీరిని సన్మానించారు. మరో నాలుగువేల ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి సిద్దం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ అద్వర్యంలో రాయితీ ఉలవ విత్తనాలును రాయితీతో మంజూరైన ఫ్రిజ్‌లను ప్రారంభించారు. ఈకార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి, పీలేరు సర్పంచి హబీబ్‌బాషా, వైకాపా నాయకులు , కార్యకర్తలు , లబ్దిదారులు అధికారులు పాల్గొన్నారు.

## ఎఐటిఎస్‌లో మొదటి కౌన్సిలింగ్‌లోనే 94 శాతం సీట్లు భర్తీ

### చొప్పా గంగిరెడ్డి వెల్లడి

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త



బోయనపల్లె అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో మొదటివిడత కౌన్సిలింగ్‌లోనే 94 శాతం బీటెక్ సీట్లు భర్తీ అయినట్లు అన్నమాచార్య ఎడ్యుకేషన్ ట్రస్టు గౌరవ కార్యదర్శి డాక్టర్ చొప్పా గంగిరెడ్డి వెల్లడించారు. గురువారం ఆయన మా ట్లాడుతూ అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలపై న విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా మరింత నాణ్యత తో కూడిన విద్యనందించేందుకు అంకితభావంతో కృషి చేస్తామన్నారు. తమ కళాశాలను ఎన్నుకున్నందుకు విద్యార్థులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపా రు. అధునాతన తరగతి గదులు, ల్యాబ్, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ప్రపంచస్థాయి క్వాలిటీ విద్యను అందిస్తున్నామన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఇటు కళాశాలకు, అటు

## వైఎస్ఆర్ భీమా పేదలకు వరం

నందలూరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్త

నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతి, నందలూరు గ్రామ పంచాయతి పరిధిలో గురువారం జెసిఎస్ మండల గృహ సారథుల యొక్క అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే బీమా పథకాన్ని అమలు చేయాలని జెసిఎస్ మండల సచివాలయాల ఇన్‌ఛార్జి కరిముల్లా ఖాన్(కలీంఖాన్) ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ సందర్భంగా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, మేజర్ గ్రామ పంచాయతి సర్పంచ్‌లు జంబు సూర్యనారాయణ మాట్లాడుతూ గృహసారథులు యొక్క అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించుకొనుటకు భీమా పథకాన్ని జెసిఎస్ కమిటీ ద్వారా మరోసారి వర్తింపజేయడం శుభసూచకమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో జరిగే ప్రమాదాలకు చికిత్స పొందుటకు హఠాత్పరిణామాలను ఎదుర్కొనుటకు ఈ పథకాన్ని అమలులోకి తీసుకొచ్చారని అందుకు మనం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డికి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంకల్పానికి సహకరించండి

పులివెందుల రూరల్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :



పేదవాడి కడుపు నింపే విధంగా రేషన్ కార్డుదారులకు ఇంటి వద్దకే సన్నబియ్యం పంపిణీ చేయాలన్న ప్రభుత్వ సంకల్పానికి సహకరించాలని రేషన్ పంపిణీ దారులకు సివిల్ సప్లైస్ డైరెక్టరు గంగాధర్‌రెడ్డి సూచించారు. పులివెందులలోని ఇస్లాంపురం గడపగడప కార్యక్రమంలో గురువారం రేషన్‌బియ్యం వాహనం చిన్న చిన్న సందుల్లోకి రావడం లేదంటూ పులివెందుల ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్, వైస్‌ఛైర్మన్ హాఫీజ్, సివిల్ సప్లైస్ డైరెక్టరు గంగాధర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన పెద్దలు సంబంధిత ఏరియాకు రైస్‌బండి రమ్మని చెప్పి ప్రజల సమక్షంలోనే రెవెన్యూ ఇన్‌స్పెక్టరు సుజిత్, సివిల్ సప్లైస్ డైరెక్టరు గంగాధర్‌రెడ్డి, విచారించి ప్రతినెలా సక్రమంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని, చిన్న చిన్న కారణాలతో ప్రభుత్వ సంకల్పాలను నెరవేర్చడంలో అలసత్వం సరికాదని కార్డుదారులకు ఇబ్బంది కలగకుండా రేషన్ కార్డు వాహనదారులు ప్రయత్నించాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయి వికాస్‌లో ఘనంగా జాతీయ హిందీభాష దినోత్సవం

చిట్వేలి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త



జాతీయ హిందీ భాష దినోత్సవం వేడుకలు గురువారం స్థానిక శ్రీసాయి వికాస్ పాఠశాలలో కరస్పాండెంట్ తిరుమల రెడ్డయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హిందీభాష గొప్పతనాన్ని తెలుపుతూ విద్యార్థులకు చిత్ర లేఖనం, ఉపన్యాసం, నృత్య పోటీలు నిర్వహించారు. తులసీదాస్, మీరాబాయి, కబీర్ వంటి వేషదారణతో పిల్లలు హిందీభాష గొప్పతనాన్ని చాటారు. మాతృ, ఆంగ్ల భాషతో పాటు హిందీ భాష కూడా పోటీ పరీక్షల్లో ఎంతో అవసరమని కరస్పాండెంట్ తిరుమల రెడ్డయ్య విద్యార్థులకు సూచించారు. ప్రతిభ కనబరచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు షాజి భాస్కర్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం జయప్రదంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతనంగా 106 మందికి పింఛన్లు మంజూరు



పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 14ప్రభాతవార్త:

పంచాయతీ పరిధిలో 106 పింఛన్లు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిందని పోరుమామిళ్ళ పంచాయతీ పరిధిలోని నాలుగు సచివాలయాలకు సంబంధించి వృద్ధాప్య, వికలాంగ, వితంతు తదితర పింఛన్లు మంజూరైనట్లు పోరుమామిళ్ళ పంచాయతీ ఈవో సుబ్బారావు తెలిపారు. మంజూరైన పింఛన్లను మండల ఉపాధ్యక్షులు సిఎం బాష, మండల కోఅప్షన్ నెంబర్ అల్లా వైఎస్సార్ సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్ బాషా, ఎంపిటిసి ఇసాక్ హబీబ్ బాషా గురువారం తదితరులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపేదవాడు సుఖశాంతులతో జీవించాలని, అలాగే రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపాలన్నదనే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అనా న్నరు. చెప్పినమాట ప్రకారం తూచా తప్పకుండా అభివృదిద్ధ సంక్షేమం దిశగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్లడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్కిడ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది అన్ని రంగాలలో ముందంజలో ఉండాలన్నదే జగనన్న ఉద్దేశ్యమన్నారు.

## టీడీపీ నాయకులకు బెయిల్ రావాలని 101 టెంకాయలు కొట్టిన మండెం పవన్‌కుమార్



చిన్నమండెం, సెప్టెంబర్ 14ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని చిన్నమండెం మండలం, కేశాపురం గ్రామం గుట్టమొటులో వెలసిన గొట్టముట ఆంజనేయస్వామి దేవాలయంలో గురువారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పుంగనూరు, అంగళ్ల ఘటనలో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిలపై బనాయించిన అక్రమ కేసులలో త్వరగా బెయిల్ రావాలని మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు కలిసి మండెం పవన్‌కుమార్ ఆధ్వర్యంలో స్వామివారికి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కుకొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మాజీ సర్పంచ్‌లు, మండల స్థాయి బీసీ నాయకులు, మండిపల్లి అభిమానులు, టిడిపి కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైల్వే సమస్యలపై అధికారుల పర్యవేక్షణ

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని బుడుగుంటపల్లె, అటవీ సమీప ప్రాంతాల గ్రామీణుల విజ్ఞప్తిని సంబంధిత రైల్వే అధికారులు పరిశీలించేందుకు గురువారం రైల్వే బోర్డుమెంబర్ భరత్, స్థానిక సర్పంచ్‌దార్ల చంద్రశేఖర్‌లు తెలిపారు. ఇటీవల కాలంలో పూర్తిస్థాయిలో రైల్వే సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి విజ్ఞప్తి చేయగా సంబంధిత రైల్వే అధికారి మనోజ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లి వేగవంతంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారుల ద్వారా సమాచారం. గ్రామీణ ప్రాంతాల్లో రైల్వే ఇబ్బందుల వల్ల పలురకాల సమస్యలను గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని దీనిపై వేగవంతంగా కోడూరు మండలానికి అండర్‌గ్రౌండ్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి ఆదుకోవాలని వారు తెలిపారు. మండలంలో ఎంతోకాలం నుంచి ఈ సమస్య గ్రామస్థులను పట్టిపీడిస్తున్నదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు సంబంధిత సమస్యను పరిష్కరించాలని గ్రామ సర ్పంచ్, గ్రామస్థులు కోరుతున్నారు.

## ఎన్నికల నియమావళి పాటించాల్సిందే

### ఇఆర్ఒ భాస్కర్

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఎన్నికల నియమ నిబంధనలను అధికారులు పాటించి సంబంధిత అధికారుల ద్వారా సంస్థ సమాచారాన్ని పొందాలని ఆయన పేర్కొన్నారు. మండలంలో స్థానిక తహశీల్దారు కార్యాలయంలో డిటి అమరేశ్వరి, ఆర్ఐ సురేష్‌బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ నాయకులు పంజం సుకుమార్‌రెడ్డి, ఆర్‌వి రమణ, పి.నాగేంద్ర, రమేష్, సిపిఐ నాయకులు మణి, జ్యోతి చిన్నయ్య, ప్రముఖులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.